# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 24, నవంబర్ 2025




## ప్రత్యేక రైలు కోసం కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేత



మంచిర్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త

అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం మంచిర్యాల నుండి శబరిమల వరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, ఆదివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మంచిర్యాల నుండి ప్రత్యేక రైలు ఏర్పాటు చేస్తే కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి నుండి వెళ్లే అయ్యప్ప భక్తులకు సౌకర్యంగా ఉంటుందని రఘునాథ్ వివరించారు. ఈ విషయం పై స్పందించిన కిషన్ రెడ్డి సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంతో మాట్లాడి ప్రత్యేక రైలు ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

### గంజాయి రవాణా-విక్రయాలపై..

## కట్టుదిట్టమైన నిఘా

❖ ప్రత్యేక నిఘాలో ఇద్దరు అరెస్ట్ ❖ 150 గ్రాముల గంజాయి పట్టివేత

❖ గంజాయి విక్రయంలో యువతను టార్గెట్

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలను అరికట్టడంలో భాగంగా మందమర్రి సర్కిల్ పోలీసులు శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి, 150 గ్రాముల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఉదయం 10 గంటల సమయంలో సర్కిల్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తున్న ఎస్ఐ ఎస్.రాజశేఖర్, రామకృష్ణాపూర్ పోలీసులు ఎస్సిసిఎల్ ఏరియా ఆసుపత్రి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో అరెస్టైనవారు 1. గంగాధరి పృద్వితేజ (20, ఐటీఐ విద్యార్థి, రామకృష్ణాపూర్), 2. ఎస్.కె. గౌసియా (35, కూలీ, మంచిర్యాల)గా గుర్తించారు. పృద్వితేజ వద్ద నుంచి 150 గ్రాముల గంజాయి ప్యాకెట్ లభించింది. విచారణలో గౌసియా మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గంజాయిని చౌకగా కొనుగోలు చేసి ఇక్కడ పృద్వితేజకు విక్రయిస్తోందని ఒప్పుకుంది. అతను ఆ గంజాయిని యువతకు విక్రయిస్తున్నట్లు తెలిపింది. నిందితుల వద్ద నుంచి గంజాయి, 1,500 రూపాయల నగదు, ఒక మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువత భవిష్యత్తును నాశనం చేసే గంజాయి, డ్రగ్స్ విక్రయాలపై కఠినంగా చర్యలు తీసుకుంటాం. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తప్పనిసరిగా చట్టపరమైన శిక్షలు విధించబడతాయి అని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ కొనుగోలు-విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారదాత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రజలు పోలీసులకు సహకరించాలని సర్కిల్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సిర్పూర్ తాలూకా నాకు పునర్జన్మనిచ్చింది

❋ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి నిలుద్దాం ❋ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

❋ కాగజ్‌నగర్‌లో ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

కాగజ్‌నగర్, నవంబర్ 23, ప్రభాతవార్త :

నాకు మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ జన్మనిస్తే,ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ తాలూకా పునర్జన్మనిచ్చిందని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం తన పుట్టిన రోజు వేడుకలు కోసిని గ్రామంలోని ఆయన స్వగృహం వద్ద పార్టీ నాయకులు,కార్యకర్తల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సిర్పూర్ తాలూకా అభివృద్ధి కోసం,సిర్పూర్ ప్రజల బతుకులు బాగు చేయడం కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి కష్టపడి పనిచేస్తానని తెలిపారు. సిర్పూర్ ప్రజల ప్రేమ ఆప్యాయత గొప్పదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఓటేసి గెలిపిస్తే సిర్పూర్‌ను ఆదర్శ అసెంబ్లీగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవడమే నాకు సిర్పూర్ ప్రజలు బహుమానం అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. పుట్టినరోజు సందర్భంగా కాగజ్‌నగర్‌లో ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 5 కి.మీ పరుగులు పాల్గొని పరిగెత్తారు. అన్ని రకాల చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ,అనారోగ్య భారిన పడకుండా ఉండాలంటే ప్రతిరోజూ వ్యాయామం చేయాలన్నారు. రానున్న రోజుల్లో సిర్పూర్ ప్రాంతాన్ని ఆరోగ్య సిర్పూర్ చేస్తామన్నారు. అదేవిధంగా పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో సుమారు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కార్యకర్తలందరి సమక్షంలో జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. బెజ్జూర్ మండలం మర్తిడి గ్రామం నుండి యువకులు భారీ సంఖ్యలో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు, సీనియర్ నాయకులు అర్షద్ హుస్సేన్, కొంగ సత్యనారాయణ, సలీం,బసార్కర్ విశ్వనాథ్,పెద్దపల్లి కిషన్ రావు,యూత్ నాయకులు కాశిపాక రాజు,ముస్తాఫిజ్, జాక్,మినాజ్,మహిళ కన్వీనర్ లలిత, కమల, వరలక్ష్మి,అన్ని మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## భక్తుల హృదయాల్లో సత్యసాయి చిరస్థాయిగా నిలిచారు



ఆసిఫాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :

భక్తుల హృదయాల్లో సత్యసాయి చిరస్థాయిగా నిలిచారని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సత్య సాయి శత జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూసత్య సాయిబాబా చూపిన సేవ, ధర్మ మార్గం ఎల్లవేళలా అనుసరణీయమన్నారు. మానవ సేవే పరమావదిగా సేవా కార్యక్రమాలు చేపట్టి విశిష్ట స్థానం సంపాదించారని, ప్రేమ, ఆధ్యాత్మిక బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది భక్తుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి సంపత్ కుమార్ కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్య కోసం కృషి చేయాలి

❁ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సారంగాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:

తెలంగాణలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ సంఘాలు మరింత బలంగా కృషి చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో వచ్చే నెల నిర్వహించనున్న 80 వసంతాల విద్యా సదస్సు గోడపతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా, విద్యా వ్యవస్థలో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు సంఘం పక్షాన నిరంతరం పోరాటం కొనసాగించాలని సూచించారు. ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఎలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లాలో మిగతా 2లో..

## లాటరీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

ఆదిలాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:

పంచాయతీ ఎన్నికల నేపధ్యంలో సర్పంచ్ పదవుల రిజర్వేషన్‌ను లాటరీ పద్ధతిలో నిర్వహించిన విధానాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదివారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో పరిశీలించారు. రిజర్వేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగుతుందో లేదో కలెక్టర్ పూర్తిగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, డిఎల్పిఓ ఫణీందర్, ఎంపీడీవోలు, ఎంపీవోలు, అలాగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సోలార్‌తో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చు

## - మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో హౌసింగ్ బోర్డు కాలనీలో మంచిర్యాల పెద్దపల్లి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ పనాస వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిషికా ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయాన్ని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చెన్నయ్య ప్రారంభించడం జరిగింది. అనంతరం చిన్నయ్య మాట్లాడుతూ రానున్న రోజుల్లో సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దేశంలో రోజురోజుకీ తగ్గిపోతున్న బొగ్గు నిల్వలను కాపాడుకోవాలంటే సోలార్ ఎంతో అవసరమని అదే విధంగా సోలార్ తో పర్యావరణాన్ని పరిరకక్షించుకోవొచ్చు, ఈ సోలార్ వినియోగం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలని సంస్థ ప్రతినిధులని కోరారు. రిషికా మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ సోలార్ ప్యానల్ పెట్టుకోవడం ద్వారా పెట్టిన పెట్టుబడి రెండు నుండి మూడు సంవత్సరాల్లో మీకు వస్తుందని కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయల సబ్సిడీ వస్తుంది, 90 శాతం బ్యాంకు లోన్ సౌకర్యం కల్పిస్తుందిని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగపరచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ ,సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ డీ.జ్యోస్నారావుమూర్తి, సంస్థ ప్రతినిధులు గుగులోత్ నరేష్, బత్తిని ప్రశాంత్, జాలిగం శివ, బైరగొని అచల్, వక్రోత్ సంతోష్, టెక్నిషియన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.





మైదానంలో యోగా చేస్తున్న సభ్యులు

# నిత్యం యోగా సాధన..

## - నిత్యం యోగా సాధన చేస్తున్న ఓం అష్టోత్తర యోగ పీట్ సభ్యుడు

**మంచిర్యాల, నవంబర్ 23, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో ఓం అష్టోత్తర యోగా పీట్ సభ్యులు, గత 10 సంవత్సరాల నుంచి నిత్యం యోగా చేస్తూన్నారు. ఎముకలు కొరికె చలి పెడుతున్న నిత్యం యోగా చేయడం అందరిని విస్తూ పరుస్తుంది. మంచిర్యాల పట్టణంలోని ఓం అష్టోత్తర యోగా పీట్ గురువు గుండా విజయ కుమార్ ఆర్య ఆధ్వర్యంలో నిత్యం యోగా కార్యక్రమంలో సుమారుగా ముప్పై మంది వరకు నిత్యం హాజరవుతున్నారు. మరోపక్క చలి విపరీతంగా ఉన్నప్పటికీని పాఠశాల మైదానంలో యోగాభ్యాసం చేస్తున్నారు. ప్రతినిత్యం వేకువ జామున ఓపెన్ మైదానంలో ఒకానొక సమయంలో మంచు కురుస్తున్నప్పటికీ యోగా చేయడం గర్వనీయం అయితే గ్రౌండ్‌లో నిత్యం వందలాది మంది వాకింగ్ కూడా చేస్తున్నారు. వారందరూ ఎముకలు కొరికే చలికి స్వేటర్లు మఫ్లర్లు గ్లౌజులు ధరించి చలి భారీ నుండి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కానీ యోగ సభ్యులు మాత్రం ఏకరూప దుస్తులు ధరించి యోగా చేస్తున్నారు.యోగా చేయడం వలన ఎన్నో రుగ్మతల నుంచి ఉపశమనం పొందుతున్నారు. యోగ పీట్ సభ్యులైన పెట్టం మహేందర్ కు గుండెకు సంబంధించి మూడు వాల్స్ బ్లాక్ అయినవని డాక్టర్లు పరీక్షించి మీకు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయవలసి ఉంటుందని తెలియజేశారు. మహేందర్ మాత్రం మొక్కవోని దీక్షతో నిత్య యోగం చేయడం వలన ప్రాణాయామం చేయడం వలన అతని మూడు వాల్స్ ఓపెన్ ఎలాంటి ఆపరేషన్ లేకుండా తన సమస్యని యోగా ద్వారా నయమైంది అంతేకాకుండా ప్రాణాయామం ద్వారా బీపీలు ఉన్నవారికి మరియు షుగర్ ఉన్న వారికి కూడా అది అన్ని అదుపులో ఉండడం, బరువు తగ్గడం, ముఖ్యంగా చలికాలంలో వచ్చే అస్తమా లాంటి, కీళ్ల నొప్పులకు కూడా నయం అవడం గమనార్హం,మంచిర్యాల పట్టణంలో ఎన్నో యోగా కేంద్రాలు ఉన్నప్పటికీ అవన్నీ యోగ కేంద్రాల్లో నిర్వహిస్తుంటారు కానీ ఓం అష్టోత్తర యోగ పీట్ సభ్యులందరూ సమైక్యంగా యోగా చేయడం గర్వనీయం అని వాకింగ్ చేసిన వారందరూ, జిల్లా,పట్టణ సభ్యులందరూ వారేవా అంటూ యోగా పీట్ గురూజీ గుండా విజయ్ కుమార్ ఆర్య, అధ్యక్షులు ముక్త వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్‌లను అభినందిస్తున్నారు.

# నాణ్యమైన విద్య కోసం కృషి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను తక్షణం ప్రారంభించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్, ప్రధాన కార్యదర్శులు గడ్డం భూమన్న, తాళ్ల చిన్నయ్య, రేగుంట నర్సయ్య, మస్కూరి భీమేష్, చంద్రశేఖర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా టిఆర్‌టిఎఫ్ అధ్యక్షుడు దేవేందర్

# సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**సారంగాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ప్రస్తుతం ఇన్ సర్వీస్‌లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులకు 2010 సంవత్సరం కంటే ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్‌టిఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా టిఆర్‌టిఎఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దర్శనం దేవేందర్ మాట్లాడుతూ సర్వీస్‌లో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులు, సర్వీస్‌లో కొనసాగాలన్న, ప్రమోషన్ పొందాలన్నా, ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ క్వాలిఫై కావాలనడం అసమంజసమని, గతంలో నిర్వహించిన డీఎస్సీ నోటిఫికేషనలలో సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు టెట్ ప్రస్తావన లేదని, 20, 30 సంవత్సరాల సర్వీస్ కలిగిన సీనియర్ ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ క్వాలిఫై కావాలనడం స్నమజసం కాదని, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ (ఎన్‌సిటిఈ) నిబంధనలను మార్చి సీనియర్ ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రశాంత్, తాళ్ల చిన్నయ్య, నవీన్ కుమార్, రేగుంట నరసయ్య, మస్కూరి భీమేష్ పాల్గొన్నారు.

# డిసిసి ఎంపికపై నిర్మల్ కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి

**సారంగాపూర్, నవంబర్ 23 (ప్రభాతవార్త):**

నిర్మల్ జిల్లాలో డిసిసి అధ్యక్ష ఎంపికపై కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి నెలకొంది. అధిష్టానం తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని పలు నాయకులు బహిరంగంగా చెప్పినప్పటికీ, తమకు ఆశించిన పదవి రాలేదన్న అలక అంతర్గతంగా వ్యక్తమవుతోంది. డిసిసి అధ్యక్ష పదవి దక్కని నాయకులను కార్పొరేషన్ పదవులతో బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పార్టీలోనే చర్చ సాగుతోంది.అదిలాబాద్ పాత జిల్లాలో రాజకీయంగానూ, సామాజికంగానూ ఎక్కువ ప్రభావం నిర్మల్ జిల్లా నాయకులకే ఉందన్న అభిప్రాయం నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజల్లో సార్వత్రికంగా కనిపిస్తోంది. నిర్మల్ జిల్లాలో పార్టీని ముందుకు నడిపించాలంటే బలమైన క్యాడర్, నాయకత్వ లక్షణాలు, ఆర్థిక స్తోమత కలిగిన వ్యక్తికే బాధ్యత ఇవ్వాలని పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు.స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల ఎంపిక, వారి విజయం ఈ రెండూ డిసిసి నాయకత్వంపై ఆధారపడి ఉంటాయని నాయకులు స్పష్టం చేస్తున్నారు. బలమైన నాయకత్వం ఉంటేనే ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయని కార్యకర్తలు కూడా





బాధిత కుటుంబానికి గ్రామస్తులందరూ కలిసి అందిస్తున్న నిత్యవసర సరుకులు

## మానవత్వం చాటుకున్న నిమ్మతండా గ్రామస్తులు

**లింగాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నిమ్మతాండ గ్రామస్తులందరు కలసి గొప్ప మనసు, చాటుకున్నారు. గ్రామానికి చెందిన రాథోడ్ రామేశ్వర్ సంవత్సరం అంతా కష్టపడి శ్రమించి పండించిన వరి కుప్ప అగ్గి మంట అంటుకొని దగ్ధం కావడంతో, ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో పడిన విషయం గ్రామస్థులకు తెలిసిన వెంటనే, అందరుఒకటై ముందుకు వచ్చారు.గ్రామ సభ్యులు ఐక్యమై ముందుకొచ్చి, బాధిత కుటుంబానికి మొత్తం 4 క్వింటలు బియ్యం అందజేసి ధైర్యం చెప్పడం జరిగింది. నిమ్మతండా గ్రామస్తులు తమ సహృదయతను చూపించారు. కష్టకాలంలో పరస్పర సహాయం, మానవత్వం నిమ్మతండా గ్రామ ప్రజలలో ఇంకా జీవిస్తున్నదనడానికి ఇది నిదర్శనం, కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచే నిమ్మతాండ గ్రామ ప్రజల ఈ సేవాభావం అభినందనీయము చుట్టుపక్కల గ్రామస్తులు, గ్రామస్తులు కుసాల్ గణేష్ గజానంద్ వసంత్ తదితరులు సంతోష వ్యక్తం చేశారు.




మధుమేహంపై అవగాహన కల్పిస్తున్న లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

## మధుమేహంపై అవగాహన అవసరం

**- ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్**

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

మనిషి జీవనశైలిలో మార్పుల కారణంగా అనేక రుగ్మతలతో బాధపడుతున్నారని, అందులో మధుమేహం ఒకటని, దీనిపై అవగాహన పెంచుకుని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రోగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ కాగజ్‌నగర్ కొత్తపేట వారి ఆధ్వర్యంలో కిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మార్వాడి యువ మంచ్ సహకారంతో కాగజ్‌నగర్ పట్టణ ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ, అవగాహన శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ప్రోగ్రాం చైర్ పర్సన్ లయన్ డా. కొత్తపల్లి శ్రీనివాస్ హాజరై మధుమేహ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత మధుమేహ వ్యాధి నిర్ధారణ,అవగాహన శిబిరము ప్రతి ఆదివారము ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తామని ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ అధ్యక్షులు రతన్ గేన్, జడ్‌సి లయన్ శాంతి కుమార్,లయన్ కార్యదర్శి అరుణ్ లోయ,లయన్ కోశాధికారి రవి వర్మ,లయన్ డా.భాను ప్రకాష్,కిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటి చైర్మన్

**సారంగపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:**



మండలంలోని మలక్ చించొలిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం మార్కెట్ కమిటి చైర్మన్ అబ్దుల్ ఆది పరిశీలించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ వరి ఏ విధంగా కొనుగోలు చేస్తారని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. త్వరలోనే ధాన్యాల పైసలు మీ ఖాతాలో పడతాయని తెలిపారు. అంతకుముందు మాజీ ఎంపీటీసీ దాసరి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ ప్రశాంత్‌లు మార్కెట్ కమిటి చైర్మన్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి రమేష్, డైరెక్టర్ భోజన్న, దాసరి సాయన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఐకెపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ఆవరణలో బోనం వండుకుంటున్న భక్తులు



స్వామివారి దర్శనం క్యూలైన్‌లో భక్తులు

# భక్తులతో కిటకిటలాడిన ఈస్గాం శివమల్లన్న స్వామి దేవాలయం

**❋ స్వామివారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

కుమురం భీం జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలో కొలువైన శివ మల్లన్న స్వామి ఆలయంలో మార్గశివ మాసం షష్టిబోనాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు ఆదివారాల్లో భాగంగా మొదటి ఆదివారం స్వామివారికి ప్రత్యేక అభిషేకము, అర్చన తదనంతరం పూలతో అలంకరణ చేశారు. దేవాలయంలో ముఖద్వారం ముందు, ఉప ఆలయాల ద్వారములకు దాతల సమకారంతో పూలతో అలంకరణ చేసినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. భక్తులు ఉదయం నుండే అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. క్యూలైన్లో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆయా ప్రాంతాల నుండి భక్తులు కుటుంబ సమేతంగా తరలి వచ్చి ఆలయ ప్రాంగణంలో కొత్తబియ్యంతో బెల్లంపాయసాన్ని తయారు చేసి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. వ్యవసాయం ప్రధానంగా సాగే ఈ ప్రాంతంలో ప్రథమంగా పండించిన పంటను స్వామివారికి నైవేద్యంగా సమర్పించడం ఈ పండుగ ప్రత్యేకత. మొదటి ఆదివారం సుమారుగా మూడు వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యము,తాత్కాలిక వసతి,దర్శనార్థం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయడం చేసినట్లు తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ కంట్రోల్ భద్రత చర్యలను, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈస్గాం ఎస్సై కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. భక్తులకు అదనపు త్రాగునీటి సౌకర్యం కోసం ఇస్గాం గ్రామపంచాయతీ, కాగజ్‌నగర్ పట్టణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. శివ మల్లన్న సేవాసమితి ఈస్గాం గ్రామం సేవకులు, శ్రీ అరుణోదయ విద్యాలయం విద్యార్థులు భక్తులకు దర్శన సౌకర్యార్థము ఎలాంటి ఇబ్బందులుగాకుండా క్యూలైన్ల క్రమబద్ధీకరణ,త్రాగునీటి సరఫరా సేవలను అంచినట్లు ఆలయ ఈఓ తెలిపారు.



మాట్లాడుతున్న మాజీ ఆర్మీ అసోసియేషన్ కొమరం భీం జిల్లా అధ్యక్షుడు శివకుమార్

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- మాజీ ఆర్మీ అసోసియేషన్ కొమరం భీం జిల్లా అధ్యక్షుడు శివకుమార్**

**కాగజ్‌నగర్, నవంబర్ 23, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ జూబ్లీహిల్స్ తన ఎన్నికల ప్రచారం సందర్భంగా చేసిన తాజా ప్రజా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఆర్మీ అసోసియేషన్ కొమరం భీం జిల్లా అధ్యక్షులు శివకుమార్ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన పత్రిక మిత్రులు సమావేశంలో అచల్ భారతీయ పూర్వ సైనిక్ సేవా పరిషత్, తెలంగాణ (ఏబిపిఎస్ఎస్‌పి) రక్షణ మంత్రిత్వ శాఖ, న్యూ ఢిల్లీ ద్వారా గుర్తింపు పొందిన మాజీ సైనికుల సంస్థ ఖండించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సాయుధ దళాల మాజీ సైనికులు, సీఎం చేసిన వ్యాఖ్యలు ఆపరేషన్ సింధూర్,భారత సాయుధ దళాలపై అత్యంత అవమానకరంగా ఉన్నాయని మా సైనికుల గౌరవాన్ని, జాతీయ నైతికోత్సాహాన్ని దెబ్బతీసే మేరకు ఉన్నాయన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు దేశ సార్వభౌమతను,భద్రతను కాపాడటంలో జీవితాలను అంకితం చేసిన సైన్యసేవకుల భావోద్వేగాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయని అన్నారు. భారత సాయుధ దళాల త్యాగాలు మరియు సేవలను ప్రతి పౌరుడు,నాయకుడు గౌరవించటం అనేది అత్యావశ్యకంగా ఉంటుందని తద్వారా అదే ముఖ్యమంత్రి 2025 మే 8న నక్లెస్‌రోడ్డులో జాతీయ పతాకం పట్టుకొని మాజీ సైనికులతో కలిసి మార్చ్ చేసినప్పుడు సైనికులను ప్రశంసించారని గుర్తు చేశారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల భవనం కోసం సంబంధిత అధికారులు స్పందించి భవనం మంజూరు చేసే విధంగా చూడాలని తెలిపారు. ఇందులో భాగంగా ముగ్గురు రిటైర్డ్ ఆర్మీ జవాన్లు విప్లవ సర్కార్, కిషోర్ మిర్ధ, అశ్విత్ విశ్వాస్‌లను ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్మీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఎన్నిక

**మందమరి, నవంబర్ 23, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన పిన్నింటి రఘునాథ్ రెడ్డి ని మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్ఎస్‌యుఐ స్టూడెంట్ ఆర్గనైజింగ్ నుండి ప్రారంభమైన రఘునాథ్ రెడ్డి రాజకీయ ప్రస్థానం నేడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎదగడం ఎంతో సంతోషకరమన్నారు. పార్టీ కోసం ఆయన చూపిన అంకితభావం, కష్టపడే తత్వం కారణంగానే వరుసగా పదవులు వరించాయని చెప్పారు. ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు, హమ్ ఆద్మీక్ సిపాయి జిల్లా అధ్యక్షుడు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రఘునాథ్ రెడ్డి ఇప్పుడు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం ఎంతో గర్వకారణమని తెలిపారు.అలాగే, రఘునాథ్ రెడ్డితో ఎన్ఎస్యూఐ దశ నుండి కలిసి పనిచేసిన అనుబంధం ఈరోజు గుర్తొస్తోందని, ఈ పదవి రావడంలో కృషి చేసిన కార్మిక-మైనింగ్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడ్ల రమేష్, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఆకారం రమేష్, యువజన నాయకులు మాయ తిరుపతి, సట్ల సంతోష్ గౌడ్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు సోతుకు ఉదయ్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు మాంతు రవి, బండి శంకర్ గౌడ్, జమాల్ పూరి నర్సోజి, బెర వేణుగోపాల్, ఎండి చోటే మియా, సోదారి తిరుపతి, ధనుకు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ సత్యసాయి బోధనాలు ప్రతి ఒక్కరు ఆచరించాలి

## - ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కైలాస నగర్‌లో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతాబ్ది జన్మదినోత్సవ మహోత్సవాల్లో స్థానిక శాసన సభ్యులు పాయల శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలకు శుభారంభం చేశారు. అనంతరం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. అన్ని కులాలు, మతాలకు అతీతంగా ప్రేమ, సేవ, మానవత్వం బాబా సందేశం. ఆయన సేవా ధ్యేయాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది," అని పేర్కొన్నారు. అదే విధంగా సత్యసాయి ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా యువతకు ప్రయోజనకరంగా ఉండే సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటుకు భూమి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తరఫున తాను కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. శాసన సభ్యుడు పాయల శంకర్ మాట్లాడుతూ, భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందిని మానవత్వ మార్గంలో నడిపించాయి. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆయన జన్మదినం ఘనంగా నిర్వహించడం విశేషం. ఆదిలాబాద్‌లో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కోసం నా వంతు కృషి చేస్తాను అని చెప్పారు. రిమ్స్‌లో ప్రతిరోజూ కొనసాగుతున్న అన్నదానం ఎంతోమందికి ఉపయుక్తంగా మారిందని, ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలు సమాజ మార్పుకు దోహదపడుతున్నాయని తెలిపారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ఆలయ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల శంకర్‌లను శాలువాలతో సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ శతాబ్ది వేడుకల్లో డివైఎస్ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు స్వాగతం పలుకుతున్న సత్యసాయి ట్రస్ట్ సభ్యులు

## నైట్ వాచ్ వుమెన్ కాంట్రాక్ట్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**చింతలమానేపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త :**



మండలంలోని కస్తూరిబా గర్ల్స్ హైస్కూల్ లో నైట్ వాచ్ వుమెన్ ఒక పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పి. జయరాజు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణత కలిగిన మహిళలు ఈ పోస్టుకు అర్హులని పేర్కొన్నారు. వయస్సు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థి తప్పనిసరిగా మండలానికి చెందినవారై ఉండాలని తెలిపారు. స్థానిక మహిళలకు ఉపాధి అవకాశంగా ఈ నియామకాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి 26 మధ్య దరఖాస్తులను స్వీకరిస్తామని, ఆసక్తి గల మహిళలు సాయంత్రం 5 గంటలలోపు తమ దరఖాస్తులను కస్తూరిబా పాఠశాలలో సమర్పించాలని ఎంఈఓ సూచించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

### - కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్

### - పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త**

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ అన్నారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు ఆదివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మహాత్మ జ్యోతి బాపులే పాఠశాలలో జిల్లా పోలీస్ కళాబృందం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాబృందం సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాల రూపంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, బాల్యవివాహాల ముప్పులు, రోడ్డు ప్రమాదాల నివారణ, చట్టంశాంతి భద్రత, మహిళల భద్రత, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, హెల్ప్ లైన్ నంబర్లు (1930, 100, 1098) వినియోగంపై, వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ విద్యార్థులు యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సమాజ సేవా భావన పెంపొందించుకోవాలని సూచనలిచ్చారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండే విధంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రోహిత్, రాంచందర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత, సంఘవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రూరల్ ఎస్సై సందీప్, హాజరైన విద్యార్థులు


వేడుకల్లో పాల్గొన్న భక్తులు

## సాయి స్వస్థ వెల్‌నెస్ సెంటర్‌లో సత్యసాయి జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, నవంబర్ 23, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలోని సాయి స్వస్థ్య వెల్ నెస్ సెంటర్ ఆదివారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ప్రముఖ వ్యాపార వేత్త చిలువేరు సత్యనారాయణ, డాక్టర్ సుజాత,డాక్టర్ సునీత,డాక్టర్ అరుణలు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్వామి కేక్‌కట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ రాచర్ల అశోక్ కుమార్ దంపతులకు సన్మానం చేయడం జరిగింది. వేడుల్లో భాగంగా స్వామికి హారతి తర్వాత స్వామి ప్రసాదం పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బట్టు మల్లేశం,రఘువీర్ సింగ్,సంతోష్, అశోక్,లక్ష్మణ్, భాస్కర్,శివ,సాయి కుటుంబ సభ్యులు,అరేగూడ స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పర్శ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు వెంకటరమణ, గిరీష్ కుమార్, సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.



## సింగరేణి స్నేహపూర్వక మ్యాచ్

**రామకృష్ణాపూర్, నవంబర్ 23, ప్రభాతవార్త**

సింగరేణి వెటరన్ క్రీడాకారుడు కబీర్ రిటైర్మెంట్ సందర్భంగా రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో సీనియర్ క్రీడాకారుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొత్త డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డిని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. పట్టణ, జిల్లా నాయకులు, సింగరేణి క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తున్న జనవిజ్ఞాన వేదిక కమిటి సభ్యులు

## ఓల్డ్ ఎస్‌సికాలనీలో మూఢనమ్మకాలపై అవగాహన

**సిరికొండ, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ఓల్డ్ ఎస్‌సికాలనీలో క్షుద్రపూజల ఆనవాళ్లతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొనడంతో ఆదివవారం జనవిజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆ కాలనీలో మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ మాట్లాడుతూ మూఢనమ్మకాల వల్ల కలిగిన భయాన్ని తొలగించి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. మాయలు, మంత్రాలు, చేతబడి అన్నవి లేనివేనని, ఉన్నదంతా సైన్స్ మాత్రమేనని, ఇలాంటి సంఘటనలను కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రజలను భయపెట్టడానికి సృష్టిస్తారని తెలిపారు. భయపడకుండా ధైర్యంగా ఉండాలని, మూఢనమ్మకాలకు లొంగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెంటపర్తి ఉషన్న, జిల్లా నాయకులు యు గంగన్న, ఎస్ గంగయ్య, శ్యాంసుందర్, గ్రామ పెద్ద అన్నెలా లక్ష్మణ్‌తో, కాలనీవాసులు పాల్గొన్నారు.


మహాసభకు తరలి వెళ్తున్న ఆదివాసులు

## మహాసభకు భారీగా తరలివెళ్ళిన ఆదివాసులు

**సిరికొండ, నవంబర్ 23, ప్రభాతవార్త:**

లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉట్నూర్ పట్టణంలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేసిన ధర్మయుద్ధం మహాసభకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆదివాసులు భారీగా తరలివెళ్లారు. గ్రామాల నుంచి గుంపులుగా బయలుదేరిన ఆదివాసులు నినాదాలతో ఊరేగింపుతో సభ ప్రాంగణానికి చేరుకున్నారు. తమ హక్కులు, గుర్తింపు రక్షణ కోసమే ఈ మహాసభ నిర్వహణ జరుగుతుందని ఆదివాసీ నాయకులు పేర్కొన్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ ఎంపీ సోయం బాపురావు, ఆడే గజేందర్

**ఆదిలాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త:**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల మాజీ వైస్ ఎంపీపీ జలై జాకు మనుమడు జన్మదిన వేడుకలో మాజీ ఎంపీ సోయం బాపురావు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ పాల్గొన్నారు. చిన్నారి జన్మదినం సందర్భంగా ఆశీర్వాదాలు అందించి, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ షెడ్మాకి ఆనంద్‌రావు, మాజీ ఎంపీటీసీలు కుర్మే మహేందర్, జాహిద్, సీనియర్ నాయకులు మేహెరాజ్, బతుల అశోక్, అజీమ్ సుల్తాన్, యండి సద్దాం, బత్తుల రమేష్, సయ్యద్ నౌషాద్, ప్రవీణ్ పాటిల్, సురేష్, మోలానా తదితరులు పాల్గొన్నారు.



# శత జయంతి శోభ... కోదండ రామాలయంలో సాయి మహోత్సవం

పెంచికల్ పేట్. నవంబర్ 23, ప్రభాతవార్త

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు మండల కేంద్రంలోని కోదండ రామాలయంలో ఆదివారం సత్యసాయి భజన మండలి, సేవాదళ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భజన నాదలతో, వేదపారాయణాలతో అధ్యాత్మిక వాతావరణంగా మారిపోయింది. సేవసదన్ లో నిర్వహించిన ఓంకార నాదాలు, నగర సంకీర్తన, పతక ఆవిష్కరణ, అభిషేకం, పూజా, వేదపారాయణంతో కార్యక్రమాలు మొదలయ్యాయి. మధ్యాహ్నం జరిగిన సామూహిక భజన అనంతరం మంగళహారతి, నారాయణ సేవ అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు. సాయంకాలం ఆలయం దీపాలతో ప్రకాశించి మరింత అధ్యాత్మిక కాంతిని సంతరించుకుంది. అనంతరం కేక్ కటింగ్, ఉయ్యాల సేవ, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సత్యసాయి బాబా జన్మదిన వేడుకల్లో భక్తులు

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ



వేమనపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలలో భాగంగా వేమనపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మాజి జెడ్పిటిసి ఆర్. సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ ఇరువురి కలిసి పంపిణీ చేశారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఐకేపీ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆర్థిక సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళలు స్వయం సమృద్ధికి, ఆత్మవిశ్వాస పెంపు కోసం మహిళా శక్తి కార్యక్రమం ఎంతో ఉపయుక్తంగా మారిందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకుని కుటుంబాన్ని అభివృద్ధి, గ్రామీణ అభివృద్ధికి మహిళలు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి అర్హురాలికి చీరలు చేరేలా ప్రత్యేక పర్యవేక్షణతో పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముల్కల్ల సత్యనారాయణ, ఆకుల లింగాగౌడ్, కుర్రు వెంకటేశం, ఒడిల రాజన్న, ఆత్రం గణపతి, నైతం శంకర్, అదే శంకర్, జహీర్ అలీ, గాలి మధు, తోకల రామచందర్, కామేర గణేష్, ఎన్నం సంజయ్య, కొంపరి రమేష్, పురుషోత్తం, పున్నం, జగన్, రమేష్, సాయికృష్ణ, తుమ్మిడీ లచ్చయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు భిక్ష

కాగజ్‌నగర్,నవంబర్ 23, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్‌లోని అయ్యప్ప స్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకుడు బండి వాసు దంపతులు స్వాములకు భిక్ష నిర్వహించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అయ్యప్ప స్వామి ఎల్లవేళలా అభయ హస్తంతో అనుగ్రహించాలని స్వామిని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దర్శించుకుని భిక్ష చేశారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో శాలువాతో సన్మాంచించి స్వామి వారి చిత్రపటాన్ని ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి రమేష్, అయ్యప్ప స్వాములు,అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా కోసిని గ్రామంలోని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాసంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో బండి వాసు పాల్గొని రక్తదానం చేసి అభిమానాన్ని చాటుకున్నారు.



డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు చిత్రపటం అందజేస్తున్న కమిటి సభ్యులు

# బీసీలకు 42 రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలి

ఆసిఫాబాద్, నవంబర్ 23, ప్రభాతవార్త :

బీసీలకు 42 రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని బిసి జేఏసీ జిల్లా చైర్మన్ రూపునర్ రమేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జీవో నెంబర్ 46 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇస్తానని నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను ఓట్లు వేసే మిషన్ లాగానే చూస్తున్నాయని బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా న్యాయం జరగడం లేదన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవంటే ఇకపై చెల్ల బోధని, స్థానిక ఎన్నికల్లో స్వతంత్రంగా బీసీలము పోటీ చేసి గెలుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ డిసిసి నియమకాలలో సైతం బీసీలకు మొండి చేయి చూపించిందని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క బీసీని కూడా డిసిసి పదవిలో నియమించకపోవడంతో బీసీలపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి కనపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడ మారుతి పటేల్, బీసీ సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సిరికొండ సాయికృష్ణ, బీసీ నాయకులు జూలూరి విలాస్, చాపిడి సురేష్ తదితరులు ఉన్నారు.



జీవో నెంబర్ 46 ను కాల్చివేసిన బీసీ జేఏసీ చైర్మన్ రూపునర్ రమేష్



# అంబేద్కర్ బ్రతికివుంటే బీసీలకు ఇంత అన్యాయం జరిగేదా?

- బీసీ విద్యార్థి జేఏసీ

బెల్లంపల్లి, నవంబర్ 23, ప్రభాతవార్త

బీసీ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ, లా కళాశాలలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిన్న ఇచ్చిన జీవో 46ను వెనక్కి తీసుకోని బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్ చట్టభద్దత కలిపించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని వారు తెలిపారు. పంచాయతీ రాజ్ 2018 చట్టం ప్రకారం బీసీ లకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు ఇవ్వడం చాలా అన్యాయం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ 42 శాతం అంశంపై ముఖ్య మంత్రి అచల పక్ష రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి దేశ ప్రధానమంత్రి, రాష్ట్రపతి కి వినతిపత్రం ఇవ్వాలి. ఇండియా కూటమి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేట్ బిల్లు పెట్టి, తీర్మానం ప్రవేశం పెట్టి చర్చ పెట్టాలి అని వారు తెలిపారు. తెలంగాణలోని బీసీ విద్యార్థి లోకమంత బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమం తరహాలో ఉద్యమం చేయకపోతే మనకు విద్యా, ఉద్యోగం రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలుకు నోచుకోము అని వారు తెలిపారు. బీసీ రిజర్వేషన్‌లపై పార్లమెంట్ సమావేశాలలో మాట్లాడక పోతే బీసీ ఓట్లతో గెలిచిన ఎంపీలు అంతా రాజీనామాలు చేసి, బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు కోసం మళ్ళీ ఎన్నికలలో పోటీ చేయాలి అని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ అశోక్, అధ్యక్షులు చేరాల వంశీ, అధికార ప్రతినిధి నూక మధు, విద్యార్థి నాయకులు భూషన్, కంబాలపల్లి మహేష్, శివ, నగేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పెద్దపీట

లక్షెట్టిపేట, నవంబర్ 23, ప్రభాతవార్త

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంచిర్యాల ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ లక్షెట్టిపేట మండల, పట్టణ అధ్యక్షులు పింగళి రమేష్, ఎండి. ఆరిఫ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం సరఫరా చేసిన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అనే నినాదంతో కార్యక్రమం చేపట్టడం జరిగింది. మండలానికి 6.30 మీటర్ల చీరలు 6840, 9 మీటర్ల చీరలు 320, మొత్తం 7160 రావడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని 2 రోజులలో పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్, యూత్ ప్రెసిడెంట్ సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్, ప్రజా ప్రతినిధులు మండల తహసిల్దార్ దిలీప్, ఏపీఎం భూమక్క, సీసీలు లచ్చన్న సురేందర్, వసంత లక్ష్మి, జనార్ధన్, సుమలత వివో ఏలు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

